


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
సెప్టెంబర్ 15, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## నేను శివ భక్తుడిని.. నన్ను ఎవరు ఎంతగా తిట్టినా భరిస్తా

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

చొరబాటుదారులను, దేశ వ్యతిరేక శక్తులను కాపాడుతోంది

'సిందూర్' సమయంలో ఆ పార్టీ నిజస్వరూపం తెలిసిపోయింది

కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు రాజకీయాలే ముఖ్యం





## బంద్‌పై ప్రతిష్టంభన!

ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో అర్ధరాత్రి వరకు ప్రభుత్వం చర్చలు

ఫీజు బకాయిలు చెల్లించకపోతే సోమవారం నుంచి కాలేజీలు బంద్ చేస్తామన్న యాజమాన్యాలు

బకాయిలు ఏకకాలంలో చెల్లించలేమని, విడతల వారీగా చెల్లిస్తామన్న ప్రభుత్వం

సమ్మె విరమించమని కోరాం.. వారు సానుకూలంగా స్పందించారన్న భట్టి

చర్చలు ఫలవంతం కాలేదన్న యాజమాన్యాలు  నేడు మధ్యాహ్నం 3 గంటలకు మళ్లీ చర్చలు

## బీజేపీలో జోష్

- రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ 'సారథ్యం యాత్ర' ముగింపు సభ సూపర్ సక్సెస్
- హాజరైన జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు
- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్నదన్న నడ్డా
- గ్రామీణ ప్రజలకు పార్టీని చేరువచేయాలని మాధవ్ పిలుపు
- గత వైసీపీ పాలనపై బీజేపీ నేతల తీవ్ర విమర్శలు

## టీమిండియా సూపర్ విక్టరీ

ఆసియా కప్ 2025లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం

తొలుత పాకిస్థాన్ స్కోరు

20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు

అద్భుతంగా రాణించిన భారత స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్

25 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన భారత్


కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్

## ఆక్వా రైతును ఆదుకోండి

అమెరికా సుంకాలతో రూ.25వేల కోట్ల నష్టం

5శాతం జీఎస్టీని తాత్కాలికంగా మినహాయించాలి

కేంద్ర మంత్రులకు సీఎం చంద్రబాబు లేఖలు



అమరావతి  అమెరికా విధించిన సుంకాలతో ఇబ్బంది పడుతున్న ఆక్వా రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్రానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వివిధ శాఖల కేంద్ర మంత్రులకు ఆదివారం ఆయన వేర్వేరుగా లేఖలు రాశారు. జీఎస్టీ, ఆర్థిక వెసులుబాట్లు వంటి అంశాలు పరిశీలించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు, ఇతర దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకునేలా చూడాలని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు, దేశీయ మార్కెట్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు లేఖలు రాశారు. 'ఏపీకి జాతీయ స్థాయిలో రొయ్యల ఎగుమతుల్లో 80శాతం వాటా, సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 34శాతం వాటా ఉంది. రూ.21,246 కోట్ల విలువైన సముద్ర, మత్స్య ఉత్పత్తులు ఏపీ నుంచి ఎగుమతి అవుతున్నాయి. సుంకాలు పెరగడంతో రాష్ట్రంలో ఆక్వా రంగంపై ఆధారపడిన 2.5లక్షల ఆక్వా రైతు కుటుంబాలతో పాటు ఆక్వా అనుబంధ రంగాలపై ఆధారపడిన 30లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుంకాల ప్రభావంతో



## జూబ్లీహిల్స్.. మనదే!

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్‌రెడ్డి
- ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు చాలా అవసరం
- ఇప్పటివరకు బాగా పని చేశారు.. ఇకనుంచి ప్రతీరోజూ కీలకమే
- అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది
- గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నేతలదే
- ముఖ్యనేతలతో సీఎం సమీక్ష

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు చాలా అవసరమని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టినా గెలిపించాల్సిన గురుతర బాధ్యత ఇన్‌చార్జిలపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఉప ఎన్నిక కోసం పార్టీ నాయకత్వం ఇప్పటివరకు చాలా బాగా పని చేసిందని, ఇకపై ప్రతీరోజూ కీలకమని, ఈ ఉప ఎన్నికకు సంబంధించిన అన్ని వ్యవహారాలను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని ఆయన వెల్లడించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆదివారం సాయంత్రం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ

## భారతీయుడి హత్య.. నిందితుడిని వదిలిపెట్టం

అమెరికాలోని టెక్సాస్‌లో భారత జాతీయుడి దారుణ హత్య

ఘటనపై తీవ్రంగా స్పందించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

బైడెన్ ప్రభుత్వ వైఫల్యమే కారణమంటూ తీవ్ర విమర్శలు

నిందితుడికి తీవ్రమైన నేర చరిత్ర ఉన్నట్టు వెల్లడి



## గుంటూరు జలమయం

రెండు గంటల్లో 13%-%15 సెంటీమీటర్ల వర్షం..

చెరువులను తలపించిన ప్రధాన రహదారులు

పలు కాలనీల్లో స్తంభించిన జన జీవనం.. రాష్ట్రంలో కొనసాగుతున్న భారీ వర్షాలు

సాగర్ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల..ఉధృతంగా ప్రవహిస్తోన్న గోదావరి

గుంటూరు, : వరుసగా రెండో రోజూ(ఆదివారం) గుంటూరులో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3.30 నుంచి సుమారు గంటన్నరపాటు కుండపోతగా వాన కురవడంతో నగరమంతా నీట మునిగింది. శనివారం కురిసిన భారీ వర్షానికే చాలా ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఆదివారం కూడా కుండపోతగా వర్షం కురవడంతో జనజీవనంపై మరింత ప్రభావం

## బీజేపీలో జోష్

విశాఖపట్నం: భారతీయ జనతా పార్టీ నగరంలోని రైల్వే మైదానంలో ఆదివారం నిర్వహించిన 'సారథ్యం యాత్ర' ముగింపు సభ విజయవంతమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 50 రోజులపాటు యాత్ర నిర్వహించారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు వివిధ వర్గాలతో మమేకమయ్యారు. ఈ యాత్ర ఆదివారం ముగిసింది. ఈ నేపథ్యంలో రైల్వే మైదానంలో బహిరంగసభను నిర్వహించారు. సభకు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా హాజరై శ్రేణులనుద్దేశించి మాట్లాడారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం తెచ్చిన పరిశ్రమలు, ప్రాజెక్టుల గురించి వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నదని, ఇందుకు అవసరమైన నిధులను ఇస్తోందన్నారు. భవిష్యత్తులో మరింత చేయూత అందిస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోయేందుకు మోదీ ఇతోధికంగా సాయపడుతున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వివరించారు. స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకునేం దుకు గతంలో వాజపేయి, ఇప్పుడు మోదీ సర్కారు అందించిన సహాయా న్ని ప్రజలు గుర్తించాలని కోరారు. సుమారు రూ.11,500 కోట్ల గ్రాంట్‌ను ప్రధాని మోదీ స్టీల్‌ప్లాంటుకు అందించి ఆదుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలంతా కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత బీజేపీ తీసుకుందన్నారు. అగ్ర నాయకుల ప్రసంగాలకు పార్టీ శ్రేణుల నుంచి మంచి స్పందన వచ్చింది. అంతకుముందు పార్టీ నాయకులకు శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఓపెన్ టాప్ వాహనంపై నడ్డా, మాధవ్ తదితర నేతలు ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను సందర్శించారు. అరకు కాఫీ, ఏటికొప్పాక బొమ్మలు, కొబ్బరిపీచుతో తయారుచేసిన వస్తువులు, పొందూరు ఖాదీ ఉత్పత్తులను పరిశీలించారు. నడ్డాతో పాటు ఇతర ప్రముఖులకు జీసీసీ అధికారులు బహుమతులను అందించారు. అనంతరం వేదికపైకి చేరుకున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్‌కు రాష్ట్ర నేతలు స్వాగతం పలికారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు ఆధ్వర్యంలో జేపీ నడ్డా, మాధవ్‌లను గజమాలతో సత్కరించారు. అంతకుముందు సభా ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, విష్ణుకుమార్ రాజు, కామినేని శ్రీనివాస్, నడుకుదిటి ఈశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవ ర్గాల ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే సభా ప్రాంగణానికి రావడం మొదలుపెట్టారు. 11 గంటలకు ముఖ్య నాయకులు వేదికపైకి వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు సభ సాగింది. వర్షం వచ్చినా ఆటంకం లేకుండా భారీ రెయిన్ ప్రూఫ్ టెంట్లు వేశారు.

## బంద్‌పై ప్రతిష్టంభన!

హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చల్లో ఎలాంటి స్పష్టత రాలేదు. ప్రైవేటు విద్యాసంస్థలన్నింటినీ మూకుమ్మడిగా మూసివేయాలని నిర్ణయించుకొని యాజమాన్యాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో సర్కారు చర్చలకు ఉపక్రమించింది. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో ప్రజా భవన్‌లో సమావేశమయ్యారు. ఇరుపక్షాల మధ్య నాలుగు గంటలపాటు జరిగిన చర్చల్లో ఎలాంటి స్పష్టత రాలేదని తెలిసింది. ప్రభుత్వం నుంచి ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాకపోవడంతో కళాశాలలు నడపటం కష్టంగా మారిందని, జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని యాజమాన్యాలు చెప్పాయి. తమకు రావాల్సిన బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలని కోరాయి. అయితే ప్రభుత్వం నుంచి ఈ విషయంలో స్పష్టమైన హామీ రాలేదని యాజమాన్యాలు చెప్పాయి. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఫీజు బకాయిలు ఏకకాలంలో చెల్లింపు సాధ్యం కాదని, విడతల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పింది. కళాశాలలను మూసివేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరింది. విద్యాసంస్థల డిమాండ్లను ఇప్పటికిప్పుడు నెరవేర్చడం సాధ్యం కాదని, కళాశాలలు మూసివేయడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందని, నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని చెప్పింది. ఫీజుల చెల్లింపు విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన భరోసా రాకపోవడంతో కళాశాలల మూసివేత నిర్ణయంపై వెనక్కు తగ్గే విషయంలో యాజమాన్యాలు కూడా ప్రభుత్వానికి స్పష్టత ఇవ్వలేకపోయినట్టు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇరుపక్షాల మధ్య మళ్లీ చర్చలు జరగనున్నాయి.

## గుంటూరు జలమయం

పడింది. ప్రధాన రహదారులతో పాటు కాలనీలు నీట మునిగాయి. సెల్లార్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల్లోకి డ్రెయిన్లలోని నీరు ఉధృతంగా ప్రవహించడంతో కార్లు, ద్విచక్ర వాహనాలు నీట మునిగాయి. బ్రాడీపేట, లక్ష్మీపురం ప్రాంతాల్లో చెట్లు కూలి కార్లపై పడ్డాయి. కంకరగుంట, మూడొంతెనల ఆర్‌యూబీల కింద భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. గుంటూరు రైల్వేస్టేషన్‌లోకి కూడా వరద నీరు చేరడంతో కొన్ని రైళ్లను ఆలస్యంగా నడిపారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, మెడికల్ కాలేజ్, జీజీహెచ్, కలెక్టర్ నివాసంలోకి కూడా వరదనీరు ప్రవహించింది. వర్షం ఆగిన తర్వాత ఒక్కసారిగా వాహన చోదకులు రోడ్లపైకి రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది.

## టీమిండియా సూపర్ విక్టరీ

ఆసియా కప్ 2025లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించి 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత బౌలర్ల ధాటికి పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేయగా, 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా సునాయాసంగా ఛేదించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సూర్య చివర్లో సిక్స్ కొట్టి మ్యాచ్ ను ముగించడం హైలైట్ గా నిలిచింది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, వారి నిర్ణయం బెడిసికొట్టింది. ఆరంభం నుంచే భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పాక్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (2/18) తమ మాయాజాలంతో పాక్ మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. వీరితో పాటు జస్‌ప్రీత్ బుమ్రా కూడా రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ఒక దశలో పాకిస్థాన్ 100 పరుగులు చేయడం కూడా కష్టమే అనిపించింది. చివర్లో షాహీన్ అఫ్రిది కేవలం 16 బంతుల్లో 4 సిక్సర్లతో 33 పరుగులు చేయడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. అనంతరం 128 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. అభిషేక్ శర్మ కేవలం 13 బంతుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 31 పరుగులు చేసి పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినప్పటికీ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (47 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు.

# జూబ్లీహిల్స్.. మనదే!



(మొదటి పేజీ తరువాయి)

మేయర్ గద్వాల విజయలక్ష్మి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, సాంస్కృతిక విభాగం చైర్మన్ వెన్నెల గద్దర్‌తో పాటు పార్టీ డివిజన్ ఇన్‌చార్జులుగా పనిచేస్తున్న కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్న ఈ సమావేశంలో.. ఉప ఎన్నికలో గెలుపునకు అవసరమైన కార్యాచరణపై ముఖ్యమంత్రి, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ నేతలందరూ సమన్వయంతో పనిచేసి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ సూ చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా కృషి చేయా లని ఆదేశించారు. 'జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచా రం చేయాలి. పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించాలి. అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది. అభ్యర్థి ఎవరైనా పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన బాధ్యత మీపై ఉంది. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటా. పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి' అని సీఎం స్పష్టం చేశారు. కాగా, ఈనెల 21వ తేదీ కల్లా నియోజకవర్గంలోని 407 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌కు పదిమంది చురుకైన కార్యకర్తలను ఎంపిక చేసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సమావేశంలో నిర్ణయించారు.

## భారతీయుడి హత్య.. నిందితుడిని వదిలిపెట్టం

అమెరికాలోని టెక్సాస్‌లో భారత జాతీయుడు చంద్ర నాగమల్లయ్యను ఒక అక్రమ వలసదారుడు అత్యంత పాశవికంగా తల నరికి చంపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని, చట్టపరంగా అత్యున్నత స్థాయిలో విచారణ జరిపిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ హత్యకు బైడెన్ ప్రభుత్వ అసమర్థ పాలనే కారణమని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో స్పందిస్తూ, "డల్లాస్‌లో ఎంతో గౌరవనీయమైన వ్యక్తి చంద్ర నాగమల్లయ్యను, ఆయన భార్యాబిడ్డల కళ్లెదుటే క్యూబా నుంచి వచ్చిన ఒక అక్రమ వలసదారుడు అత్యంత కిరాతకంగా తల నరికి చంపిన భయంకరమైన వార్త నా దృష్టికి వచ్చింది. అసలు మన దేశంలో ఉండకూడని వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు" అని పేర్కొన్నారు. నిందితుడికి గతంలో లైంగిక వేధింపులు, వాహనాల దొంగతనం, అక్రమ నిర్బంధం వంటి తీవ్రమైన నేర చరిత్ర ఉందని, అయినా బైడెన్ ప్రభుత్వం అతడిని సమాజంలోకి విడుదల చేసిందని ట్రంప్ విమర్శించారు. "ఇలాంటి నేరస్థుల పట్ల మెతక వైఖరికి నా హయాంలో కాలం చెల్లింది" అని ఆయన హెచ్చరించారు.

**అసలేం జరిగిందంటే..**

సెప్టెంబర్ 10న డల్లాస్‌లోని ఒక మోటెల్ వద్ద 41 ఏళ్ల చంద్ర నాగమల్లయ్యపై 37 ఏళ్ల యోర్డానిస్ కోబోస్-మార్టినెజ్ అనే వ్యక్తి కత్తితో దాడి చేసి, తల నరికి చంపేశాడు. అనంతరం మృతుడి తలను సమీపంలోని చెత్తకుండీలో పడేశాడు. ఈ దారుణ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది. పోలీసులు నిందితుడు మార్టినెజ్‌ను అరెస్టు చేసి, ఫస్ట్-డిగ్రీ మర్డర్ కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై అమెరికా హెూంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్‌ఎస్) కూడా స్పందించింది. నిందితుడిని దేశం నుంచి బహిష్కరించే ప్రక్రియను ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ప్రారంభించిందని తెలిపింది. "బైడెన్ ప్రభుత్వం ఈ క్రిమినల్ అక్రమ వలసదారుడిని దేశంలోకి విడుదల చేయకుండా ఉంటే, ఈ దారుణమైన, అనాగరిక హత్యను పూర్తిగా నివారించవచ్చు" అని డీహెచ్‌ఎస్ అసిస్టెంట్ సెక్రటరీ ట్రిసియా మెక్‌లాఫ్లి ఒక ప్రకటనలో ఆరోపించారు. మార్టినెజ్‌ను బైడెన్ పరిపాలనలో 2025 జనవరి 13న ఐసీఈ కస్టడీ నుంచి పర్యవేక్షణ ఉత్తర్వులపై విడుదల చేసినట్లు అధికారులు వెల్లడించారు.



## నేను శివ భక్తుడిని.. నన్ను ఎవరు ఎంతగా తిట్టినా భరిస్తా


గౌహతి: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. పాకిస్తాన్ నుంచి పుట్టుకొస్తున్న ఉగ్రవాదులకు, మన దేశంలోకి అక్రమంగా చొరబడుతున్నవారికి ఆ పార్టీ మద్దతిస్తోందని మండిపడ్డారు. మన సైన్యానికి అండగా ఉండడానికి బదులు నిస్సిగ్గుగా ముష్కర మూకలను వెనకేసుకొస్తోందని ధ్వజమెత్తారు. చొరబాటుదారులను, దేశ వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ కాపాడుతోందని ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆ పార్టీ నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు రాజకీయాలే ముఖ్యమని, దేశ ప్రయోజనాలను ఆ పార్టీ ఏనాడూ కాపాడలేదని నిప్పులు చెరిగారు. చొరబాటుదారులు మనదేశంలోకి ప్రవేశించి, భూములు ఆక్రమించుకొని, ఇక్కడే తిష్టవేసి జనాభా స్థితిగతులను మార్చేస్తామంటే సహించే ప్రసక్తే లేదని, వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ అస్సాంలో రెండో రోజు ఆదివారం పర్యటించారు. దరాంగ్ జిల్లాలోని మంగళ్‌దోయి, నుమాలీగఢ్‌లో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కామాఖ్య మాత ఆశీస్సుల వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని, ఈ పవిత్రమైన నేలపై అడుగుపెట్టడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. అస్సాంతో, అస్సాం ప్రజలతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. ప్రధానమంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే...

**తప్పో ఒప్పో ప్రజలే నిర్ణయిస్తారు**

"అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ నిన్ననే ఒక వీడియోను నాకు చూపించారు. పాటగాళ్లను, తైతక్కలాడేవాళ్లను బీజేపీ నెత్తిమీద పెట్టుకుంటోందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఒకరు విమర్శిస్తున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. 2019లో అస్సాం గాయకుడు భూపేన్ హజారికాకు మేం భారతరత్న పురస్కారం ఇవ్వడాన్ని తప్పుపడుతూ ఆ మాజీ అధ్యక్షుడు మాట్లాడారు. 1962లో చైనా దురాక్రమణ సమయంలో అస్సాం ప్రజలకు అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసిన గాయాలు ఇప్పటికీ మానలేదు. పైగా భూపేన్ హజారికాను కించపర్చడం ద్వారా ఆ గాయాలపై కాంగ్రెస్ ఉప్పు చల్లుతోంది. భూపేన్‌ను కించపర్చడం చూసి చాలా బాధపడ్డా. ప్రజలే నాకు యజమానులు. భూపేన్‌కు భారతరత్న ఇవ్వడం తప్పో ఒప్పో వారే నిర్ణయిస్తారు. ఆ మహా గాయకుడిని ఎందుకు అవమానించారంటూ కాంగ్రెస్‌ను ప్రజలు నిలదీయాలి.

అస్సాం ప్రజల కలలు నిజం చేయడానికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మన ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ అక్రమ వలసదారులను బయటకు పంపిస్తుండడం హర్షణీయం. భూములను వలసదారుల చెర నుంచి విడిపించి, మళ్లీ రైతులకు అప్పగిస్తున్నారు. ఆ భూముల్లో రైతులు, స్థానికులు వ్యవసాయ విప్లవం సృష్టిస్తున్నారు. చొరబాటుదారులు మన దేశంలోకి ప్రవేశించి, మన అక్కచెల్లెమ్మలను, తల్లులను అవమానిస్తామంటే చూస్తూ సహించాలా? జాతీయ భద్రతకు ముప్పుగా మారిన వారిని వదిలిపెట్టబోం. బయటకు తరిమికొట్టడం ఖాయం. చొరబాటుదారులకు సమాజంలో ఓ వర్గం నుంచి రక్షణ లభిస్తుండడం సిగ్గుచేటు. అక్రమంగా వలస వచ్చినవారి నుంచి అస్సాంను కాపాడేందుకు పోరాటం జరగాల్సిందే. చొరబాటుదారుల వల్ల మన దేశ జనాభాలో మార్పులు రాకుండా చూడడానికి 'నేషనల్ డెమొగ్రఫీ మిషన్' తీసుకొస్తున్నాం.

# ఆక్వా రైతును ఆదుకోండి



(మొదటి పేజీ తరువాయి)

రూ.25వేల కోట్ల మేర నష్టం జరిగి ఉంటుంది. 50శాతం మేర ఎగుమతుల ఆర్డర్లు రద్దయ్యాయి. దాదాపు 2వేల కంటైనర్లలో జరుగుతున్న ఎగుమతులపై రూ.600కోట్ల భారం పడింది' అని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఆక్వా రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆక్వా ఫీడ్ ఉత్పత్తిదారులతో జరిగిన చర్చల ఫలితంగా కేజీ ఫీడ్ ఎమ్మార్పీపై రూ.9మేర తగ్గించగలిగామని, ఆక్వా రైతులకు సబ్సిడీతో ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేసే ఆలోచన చేస్తున్నామని వివరించారు. ఎగుమతిదారులకు, ఆక్వా కంపెనీలకు బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం, వడ్డీ చెల్లింపులపై 240 రోజుల పాటు మారటోరియం విధించాలని కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు. వడ్డీ రాయితీ కల్పించడంతో పాటు, ఫ్రోజెన్ రొయ్యలపై ఉన్న 5శాతం జీఎస్టీని తాత్కాలికంగా మినహాయించడం వంటిచర్యలు తీసుకోవాలని కోరారు. అమెరికా కాకుండా ఇతర దేశాలకు ఆక్వా మార్కెట్‌ను విస్తరించే అంశంపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఈయూ, దక్షిణ కొరియా, సౌదీ, రష్యాకు ఆక్వా ఎగుమతులు పెరిగేలా ఆయా దేశాలతో ఫ్రీట్రేడ్ ఒప్పందాలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఎగుమతిదారులకు మధ్యంతర ఆర్థిక సహాయం, ఎగుమతులపై విధించే సుంకాలు, పన్నుల ఉపశమనం పథకంపై మరింత స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరోపియన్ యూనియన్ దేశాలకు సీ-ఫుడ్ సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎగుమతిదారులు తమకు సమాచారం ఇచ్చారని చంద్రబాబు వివరించారు. దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచుకోవటానికి రూ.100కోట్లతో కార్పస్ ఫండ్ కేటాయించాలని కోరారు. కోల్డ్ స్టోరేజీలు, హైజనిక్ ఫిష్, సీ-ఫుడ్ మార్కెట్ల ఏర్పాటు చేయాలన్నారు. రైతుల నుంచి ఆక్వా ఉత్పత్తులను నేరుగా మార్కెట్లకు తరలించేలా ఏపీ రొయ్యల ఉత్పత్తిదారుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే దేశంలోనూ సీ-ఫుడ్ వినియోగం పెంచేలా చర్యలు చేపట్టాలని, కోరారు. దక్షిణాది నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు ఆక్వా ఉత్పత్తుల రవాణా కోసం ప్రత్యేక రైళ్లు నడపాలని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మత్స్యకారులకు రూ.1లక్ష వరకు వన్‌టైమ్ టాపప్ రుణాలివ్వాలని, కొత్త మార్కెట్లలో పోటీతత్వాన్ని పెంచడానికి ఎఫ్ఐడీఎఫ్ ద్వారా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, కోల్డ్ చైన్ సౌకర్యాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఐకార్-సీఐబీఏ, ఐకార్-ఎన్‌బీఎఫ్‌జీఆర్ వంటి సంస్థల ప్రాంతీయ కార్యాలయాలు ఏపీలో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు రాసిన లేఖల్లో సీఎం చంద్రబాబు విజ్ఞప్తిచేశారు.



## స్కేటింగ్ తో ఏకాగ్రత పోటీతత్వం పెరుగుతుంది కెఎల్ఆర్

### చిన్నారులకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యం

### రంగారెడ్డి- హైదరాబాద్ జిల్లాల స్కేటింగ్ పోటీలు ప్రారంభం

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 14 :చిన్నారుల శరీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కేఎల్ఆర్ వెంచర్ లో ప్రారంభమైన రంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చదువుతోపాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు.హైదరాబాద్ %-% రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. ఏజ్ 6 %-% అండర్ 18 విద్యార్థులు 500 మంది వరకు పోటీల్లో పాల్గొన్నారు.ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



## హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డినీ కలిసిన కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు

కల్వకుర్తి సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి,రాష్ట్ర నూతన కోర్టు బిల్డింగ్ కమిటీ సభ్యులు విజయసేన రెడ్డిని ఆదివారం కల్వకుర్తి కోర్టు బార్ సోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు కల్వకుర్తి కోర్టు నూతన భవన నిర్మాణ ఏర్పాటు కోసం వినతి పత్రం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి కోర్టు పరిధిలో ఐదు ఎకరాల పైన స్థలం ఉందని,కావున కల్వకుర్తి కోర్టుకు నూతన భవనం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని జస్టిస్ విజయసేన రెడ్డికి వివరించారు. కోర్టుకు పాత భవనం ఉన్నందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నూతన భవన నిర్మాణం కోసం తమ వంతుగా కృషి చేయాలని విన్నవించారు. స్పందించిన జస్టిస్ విజయ సేనారెడ్డి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటానని కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. జస్టిస్ విజయ సేన రెడ్డిని కలిసిన వారిలో సీనియర్ న్యాయవాదులు వి. వెంకటరెడ్డి,భాస్కర్ రెడ్డి,బార్ ప్రధాన కార్యదర్శి ఎస్.మల్లేష్, న్యాయవాది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నీలా రవి నాయక్

## ఏఐబిఎస్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఇంద్రావత్ రవి నాయక్

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 14 :

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఉమేష్ జాదవ్ ( కర్ణాటక) రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ నీలా రవి నాయక్ కీ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఇంద్రావత్ రవి నాయక్ ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది ఆదివారం గిరిజన భవన్ మింట్ కాంపౌండ్, సెక్రటేరియట్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది ఇందుకుగాను మేము ఇద్దరము మా మీద నమ్మకంతో ఇచ్చినటువంటి బాధ్యతలను అన్ని విధాలుగా న్యాయం చేస్తామని ఈ సందర్భంగా మాకు సహకరించిన రాములు నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు



## తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో జరగబోయే బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం.

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఈనెల 24వ తేదీన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరపాలని ఇవాళ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఫిలిం నగర్ సగర మహిళా సంఘం వారి కార్యవర్గ సభ్యులను, మహిళ బంధువులను సాదరంగా ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర సగర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, వర్కింగ్ ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి సగర,ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి , సగర కోశాధికారి జయమ్మ సగర, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ లు స్వప్న సగర, లక్ష్మీ సగర పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఫిలిం నగర్ సగర సంఘం మహిళా అధ్యక్షురాలు స్వప్న సగర ,ప్రధాన కార్యదర్శి లక్ష్మీ సగర, కోశాధికారి పద్మ సగర, రమ్య సగర, ఫిలిం నగర్ మహిళా కార్యవర్గ సభ్యులు బంధువులు పాల్గొన్నారు

# జగదేవపూర్ రోడ్డు మరమ్మత్తులకై బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా

### బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ రోడ్డు గుంతల మయమై మరియు జగదేపూర్ రైల్వే బ్రిడ్జి పై గుంతలు పడి రోజు వాహనదారులు పడి గాయాల పాలవుతున్నారు మరియు గత నెల రోజుల నుండి ప్రమాదాలు జరిగి ముగ్గురు చనిపోవడం జరిగింది. అయినప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడి రోడ్డుని బాగు చేపిద్దాం అనే ఆలోచన లేకపోవడంతో ఈరోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ రోడ్డును పట్టించుకోని ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ అధికారులు మేలుకొని వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తూ ఉంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో నాయకులను అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని 4 రోజుల్లోపు పనులు మొదలు పెట్టాలని లేనియెడల మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

## నిద్రావస్థలో ఆర్.అండ్.బి, పంచాయతీరాజ్ శాఖ ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేడు

### సిపిఎం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి . జహంగీర్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా వర్షాలకు పెద్ద ఎత్తున గ్రామాలలో మరియు ప్రధాన జాతీయ రహదారులైన రోడ్ల పైన గుంతలు ఏర్పడి ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ఆవేదన వెలిబుచ్చారు. నిద్రావస్థలో ఆర్.అండ్.బి, పంచాయతీరాజ్ శాఖలు ఉన్నాయని ఆరోపించారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని జి.ఎన్.పి పంక్షన్ హాల్లో సిపిఎం భువనగిరి మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసులు నిర్వహించగా ఈ క్లాసుల బోధించడానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వర్షాలు కురవడం వల్ల రోడ్లు మొత్తం కూడా గుంతలు ఏర్పడి గుంతలలో నీళ్లు నిలిచి దారి కనబడక అనేకమంది వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఈ గుంతలను పూడ్చడంలో ఈ రెండు శాఖలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. తట్టెడు మట్టి కూడా గుంతలలో పోసే పరిస్థితి లేదని హైవే రోడ్ల వెంబడి కాజివేలు ఉండడం వల్ల వర్షాలకు రోడ్లపై నీళ్లు పోవడంతో రాకపోకలు ఇబ్బందులు జరుగుచున్నాయని చాలామంది ప్రయాణికులు తెలియక నీళ్లు దాటడం వల్ల ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము హై లెవెల్ బ్రిడ్జిని లను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్న రోడ్ల విషయంలో నోరు మెదపడం లేదని, మరమ్మతులు చేపట్టడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వము తగిన నిధులు కేటాయించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు కొనసాగిస్తామని జహంగీర్ హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ అనాజిపురం నుంచి జంపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని, చిన్నేరు వాగు పైన మరియు నాగిరెడ్డిపల్లి నందనం హైవే పైన హై లెవెల్ బ్రిడ్జినిలను నిర్మాణం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లాసుల ప్రారంభానికి ముందు పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్ ఆవిష్కరించగా ఈ క్లాసులకు సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ, మండల కమిటీ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగిసిన జర్నలిస్టుల హెల్త్ క్యాంప్

### - టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి, వెల్దండ,చారకొండ మండలాల రిపోర్టర్స్ కి అందుబాటులోకల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన సుంకిరెడ్డి ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు విజయవంతంగా ముగిసాయి.మూడు మండలాలకు చెందిన దాదాపు 130 మందికి పైగా జర్నలిస్ట్ ల వారి కుటుంబలకు విజయవంతంగా ఆరోగ్య పరీక్షలు పూర్తి ఈ హెల్త్ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశ్యంజర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ,సమాజానికి అద్దం పట్టే వృత్తి చేస్తున్నారు,వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడానికి ఎక్కువ సమయం దొరకడం లేదు,ఈ నేపధ్యంలో జర్నలిస్టులు మరియు వారి కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్యాంప్ లో వివిధ రకాల ఆరోగ్య పరీక్షలతో పాటు,మొదలగు దయాగ్నొస్టిక్ టెస్టులతో వారి రిపోర్ట్ మేరకు పముఖ డాక్టర్లచే సలహాలు,సూచనలతో పాటు ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...పాత్రికేయులు సమాజానికి నిజాన్ని అందించడానికి కష్టపడుతున్నారు,అయితే వారి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం,అందుకే ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభించాం. జర్నలిస్టులకు,వారి కుటుంబాలకు ఉచిత వైద్య పరీక్షలు,నిపుణుల సలహాలు,సూచనలు అందించి,వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం మా ప్రధాన లక్ష్యం,భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని, ఆమనగల్,కల్వకుర్తి లో నిర్వహించిన హెల్త్ క్యాంప్ లలో మొత్తంగా 240 మందికి పైగా జర్నలిస్ట్ సోదరులకు మా సేవలు అందాయని,మా ఆరోగ్య శిబిరం సేవలు ఉపయోగించుకొని,విజయవంతం చేసిన మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మీడియా మిత్రులతో పాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,రఘు, యాదయ్య, రమేష్ నాయక్,కొండల్ యాదవ్, శ్రీపతి,శేఖర్,శ్రీను,నాగిళ్ల శివ,మహేష్, కళ్యాణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్జాగూడ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

వార్త మిర్రర్ / శంకర్‌పల్లిశంకర్‌పల్లి మండల పరిధిలోని మిర్జాగూడ గ్రామంలో నూతన కురుమ సంఘం కమిటీని మండల అధ్యక్షుడు బండమిది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్, బర్నీ రాజు, మాజీ వైస్ ఎంపిపి కురుమ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒగ్గు కుమార్, ఉపాధ్యక్షులుగా కంది లక్ష్మణ్, ఎండికోల శ్రీశైలం కురుమ టెట్, సెక్రటరీగా రాచురి ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీగా కోటె వంశీ, ఒగ్గు వినయ్, సాయి, కోశాధికారి ఒగ్గు శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురుమ సంగం అభివృద్ధి కోసం కృషి చేయాలని, కురుమల ఐక్యత కోసం పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు మల్లేష్ ఉన్నారు.



### చల్లా నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 14 :

రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా వారికి శాలువ తో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి తెలంగాణ రాష్ట్ర యూత్ యువజన అధ్యక్షులు జాకిడి చరణ్ రెడ్డి వీరితో పాటు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం నియోజకవర్గం నాయకులు మహిళలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఎన్నిక..

### రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కె. వెంకట నరసయ్య



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేశిడి వెంకట నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతను గతంలో చౌటుప్పల్ సర్వేలు గురుకుల విద్యాలయాల్లో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యక్షుడిగా డి. సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కే. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శిగా కె. రమాదేవి, కోశాధికారిగా వీ. తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎస్ వెంకటాచార్యులు, ఆర్. ఉపేందర్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా కే. రవిచందర్, తీరందాసు శ్యాంసుందర్ ఎన్నికైనట్టు ప్రకటించారు.



## తార్నాక డివిజన్ మాలల నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 14... మాలల జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో ఆదివారం తార్నాకలో మాలల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాలల తార్నాక డివిజన్ నూతన అధ్యక్షులుగా మహేష్, జనరల్ సెక్రెటరీ ఎం.రాజు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ పరిధిలో ఉన్న మాల కుల పెద్దలు పాల్గొన్నారని కరుణాకర్ పేర్కొన్నారు.



## లింగోజిగూడెం గ్రామ కుమ్మరిసంఘం అధ్యక్షులుగా పోలేపల్లి వెంకటేష్ ఎన్నిక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 14చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని గల లింగోజిగూడెం గ్రామంలో కుమ్మరి సంఘం నూతన కమిటీని ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్షులుగా పోలేపల్లి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని మండల కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్, కో-కన్వీనర్ తాడూరి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు తీగుళ్ల నరసింహ, చిలువేరు నరేష్, పోలేపల్లి ముత్యాలు సమక్షంలో ఎన్నిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న వెంకటేష్ మాట్లాడుతూ... గ్రామ కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి లింగస్వామి, ఉపాధ్యక్షులు పోలేపల్లి భాస్కర్ కార్యదర్శి పోలేపల్లి ముత్తయ్య, సలహాదారులు పోలేపల్లి నరసింహ, కోశాధికారి పోలేపల్లి జంగయ్య , కార్యవర్గ సభ్యులు పోలేపల్లి శివకుమార్, ముత్తయ్య, శివశంకర్, యాదయ్య, యాదయ్య, యాదయ్య తదితరులు కమిటీ లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయి, రాములు, రంగయ్య,పెద్ద ముత్తయ్య, నరసింహ, యాదయ్య, భాస్కర్, వెంకటేశం, నరేష్, మహేష్, ప్రవీణ్, లచ్చయ్య, అంజయ్య, నవీన్, జంగయ్య, శివశంకర్, ఉషయ్య, శేఖర్, యాదయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## వన మహొూత్సవ కార్యక్రమంలో భాగంగా ఈద్ గాహ్ లో మొక్కలు నాటిన మజీద్ కమిటీ

మిర్యాలగూడ , సెప్టెంబర్ 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ శివారులోని మస్జీద్ అరాఫత్ పర్యవేక్షణలో ఉన్న ఈద్ గాహ్ లో రాష్ట్ర ప్రభుత్వ వనమహొూత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ముస్లింలు మొక్కలు నాటారు. మస్జీద్ కమిటీ బాధ్యులు సుమారు 250 మొక్కలు కొనుగోలు చేసి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గతంలో సుమారు 2000 మొక్కలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నాటడం జరిగిందన్నారు. నాటిన మొక్కలు సంరక్షణ బాధ్యత చేపట్టామని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించామని వారు తెలిపారు. కార్యక్రమంలో మస్జీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. హఫీజుద్దీన్, ఎండి. మహబూబ్ అలీ బాబా, ఖుర్బాన్ అలీ, సోని సమద్, ఎండి.మొయినుద్దీన్, జమాత్ పాషా భాయ్, ఖాజా నాజీముద్దీన్, ఎండి. అస్లాం, ఎండి.నాహిద్, ఎండి.ముజీబ్, పర్వేజ్, జహంగీర్ అలీ, ఖాజా హామీదుద్దీన్, లల్లు, వెంకన్న పాల్గొన్నారు.



## ఘనంగా చల్లా నర్సింహరెడ్డి జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి , మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యలమంచి ఉదయ్ కిరణ్, వారి టీం సభ్యులు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నర్సింహరెడ్డి జన్మదిన వేడుకలలో బాగంగా కర్మన్ ఘాట్ లో, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున నిర్వహించిన జన్మ దిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదినశుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. ఈ వేడుకలో నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు తదితరులు ఘనంగా పాల్గొని వారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.



## దసరా ఉత్సవాలలో జరిగే షమీ పూజలో పాల్గొనాలని ఆహ్వానించిన ఉత్సవ సమితి

మిర్యాలగూడ సెప్టెంబర్ 14:-( వార్త మిర్రర్) హిందూ ఉత్సవ సమితి మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో జరిగే దసరా ఉత్సవాలు గత 27 సంవత్సరాల నుండి దిగ్విజయంగా నిర్వహించుకొని ప్రజల, పెద్దల ఆశీస్సులతో వచ్చే 28వ సంవత్సరాల సంబరానికి ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ని హిందూ ఉత్సవ సమితి మిర్యాలగూడ శాఖ తరపున కలిసి ఆహ్వానించారు. ఈ నెల 17న ఉదయం ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో జరిగే ప్రత్యేక పూజలో అక్టోబర్ 2న జరిగే దసరా ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి శ్యామ్, దేశిడి శేఖర్ రెడ్డి, బండారు ప్రసాద్, జానకిరామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి,పోరెడ్డి శ్రీను, చిల్లంచర్ల అభి, గుండ్లపల్లి శ్రీకాంత్, అజయ్, భాషిపాక శంకర్, పృథ్వీలు పాల్గొన్నారు.

# డ్రైనేజి సమస్యకి శాశ్వత పరిష్కారం చూపాలి

### నవారు మల్లారెడ్డి

### తుక్కుగూడలో కెఎల్ఆర్ ను కలిసిన కాలనీ వాసు



వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 14 :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ పరిధి లోని 24 డివిజన్ విశాఖ నగర్ నుండి 26 డివిజన్ శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేక చిన్నపాటి వర్షం వస్తే మురుగునీరు మేన్ రోడ్ మీదుగా పారుతూ ఉండటమే కాకుండా ఆ మురుగు నీరు పక్కన ఉన్న వివిధ కాలనీల లోకి వెళుతుండటంతో పాటు అంతర్గత కాలనీ రోడ్ల మీదుగా డ్రైనేజి నీరు నిలిచి ఉండి దురు వాసన వస్తోంది అని కాలనీ వాసులు వాపోతున్నారు. ఆదివారం కంటెస్టెంట్ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి కాలనీల వాసులతో కలసి మేన్ రోడ్ మీదుగా పాదయాత్ర చేసి పరిశీలించటం జరిగింది . ముక్యంగా న్యూ తిరుమల నగర్ ,ఎం ఆర్ ఆర్ కాలనీ ,శ్రీ సాయి హెూమ్స్ ,శ్రీ వెంకటేశ్వర కాలనీ , ఏ ఆర్ సి ఆర్ కాలనీ ,విశాఖ నగర్ ,జయశంకర్ కాలనీ తదితర కాలనీల కి చెందిన ప్రజలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ సరైన విదంగా లేక పైప్ లైన్లు చిన్నవిగా ఉండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఉన్న పరిస్తుతులని బట్టి ప్రజా అవసరాలకి అనుగుణంగా 24 , 26 డివిజన్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీ మేన్ రోడ్ మీదుగా కోమటి కుంట చెరువు వరకు పెద్ద డ్రైనేజి పైప్ లైన్ అంటే దాదాపు ఆర్ సి సి 600 %ఎఎ% పైప్ లైన్ లు వేయాలని కోరుతూ అందుకు తగిన నిధులు కేటాయించి ఈ డ్రైనేజి సమస్యకి శాశ్వత పరిష్కారం చూపాలని మేము సంబంధిత కాలనీల వాసులతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ తరపున మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్మారెడ్డి ని తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో కలసి విన్నవించటం జరిగింది. ఇందుకు సానుకూలంగ స్పందించిన కే ఎల్ ఆర్ తప్పకుండా ఈ సమస్య విషయమై బడంగ్ పేట్ మున్సిపల్ కమీషనర్ తో చర్చించి తగిన ఫండ్స్ మంజూరు చేయిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి గోవర్ధన్ రెడ్డి వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తంగడిపల్లి బూత్ కమిటీ ఎన్నిక

### 54 వ బూత్ అధ్యక్షులుగా కడ్తాలా శ్రీను



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగేడు పల్లి కి సంబంధించిన బూత్ కమిటీలు సీనియర్ నాయకుల సమక్షంలో ప్రకటించడం జరిగింది. 49 మరియు 54 వ బూత్ అధ్యక్షులుగా కడ్తాలా శ్రీను సిలివేరు సురేష్ ప్రధాన కార్యదర్శులుగా వర్గాల శివ అరిగే లింగస్వామి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ బూత్ కమిటీల అధ్యక్షులు పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బూతులలో గల సమస్యలను మున్సిపల్ శాఖ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరినారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య మాట్లాడుతూ బూత్ కమిటీ అధ్యక్షులకు పార్టీ విధివిధానాలను దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆలే చిరంజీవి,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కడారి ఐలయ్య, తోకల సాయికుమార్, బత్తుల జనార్ధన్ గౌడ్, చికూరి ప్రభాకర్, గుండెబోయిన వేణు,తూర్పునూరి లక్ష్మణ్ గౌడ్, నేదునూరి గణేష్,బత్తుల రాజశేఖర్,జట్ట ముత్యాలు,కేతరాజు మహేష్,సిలివేరు శ్రీకాంత్, సిలివేరు బ్రహ్మం,పి .శేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఇ. దామోదర్ రెడ్డి,బి. గణేష్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు

## జాతి ప్రయోజనాలు జాతి అస్థిత్వం కోసం ఒకటవుదాం.... ఆదివాసి 9 తెగల ఐక్య కార్యాచరణ కమిటీ

### ఓయూలో ఆదివాసి 9 తెగల రాష్ట్ర స్థాయి మే ధోమధనం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 14 .....ఉస్మానియా యూనివర్శిటీ లో 9 ఆదివాసి తెగలకు చెందిన మేధావులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగాలు, ప్రజాసంఘాలైన తుడుం దెబ్బ, సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన, విద్యార్థి సంఘాలు ఏఎస్ఎఫ్, ఏఎస్ యు, మహిళా చైతన్య శక్తి , ఆధార్ సొసైటీ, ఏఈ డబ్ల్యూసిఏ నాయకుల తో పాటు 9 తెగలకు చెందిన ప్రతినిధాలు జాతి ప్రయోజనాలు అస్థిత్వం కోసం సమావేశమై రానున్న రోజుల్లో నిర్వహి%శీ%చబోయే ఉద్యమ కార్యాచరణ, రాష్ట్ర స్థాయి ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటుపై చర్చించారు. ఈ సమావేశం ఏర్పాటు ఆవశ్యకత, ఉద్యమ కార్యాయాణ ప్రణాళికపై మూడుగా అదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ హట్లాడుతూ చట్టబద్దత లేని అంశాన్ని, అనగా భారత రాజ్యాంగా ఆర్టికల్ 342(2) ప్రకారం లంబాడి, బంజారా, సుగాలీలను ఎస్టీజాబితాలో కలపలేదని, దీనికి సంబంధించిన పూర్తి అధారాలు, గెజిట్ నోటిఫికేషన్లు ఆనాడు వేసిన కమిషన్ల రిపోర్టులను శిదారణ చేసుకుని, పారు బీసీ జాబితాలో వున్నారు తప్పితే ఎస్టీ కలపలేదని ఆధార్ సొసైటు, ఏ ఈ డబ్ల్యూ సి ఏ, రాయి సెంటర్ మహిళలు, విద్యార్థులతో 2018 సుప్రీ%శీ% కోర్ట్ లో పిటిషన్ వేయడం ఆగ్గిందన్నారు. ఈ కేసులను అన్ని కలిపి విచారిస్తామని 2 ఎస్ఎల్పీ లుగా గోడ్వానా సంక్షేమ సంఘం, తొమ్మిది మంది మహిళలతో కూడిన సుప్రీంకోర్టు లో అడ్మిట్ అవ్వడం జరిగిందన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన ఆదిలాబాద్ మాజీ ఎంపీ, ఆదివాసీ తెగల ఉద్యమ నేత సోయం బాపు రావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు సుప్రీంకోర్టులో ఇంప్లీఎడ్ కావడాన్ని సహించలేక లంబాడీ సామాజిక వర్గానికి చెందిన సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తిగత దూషణలకు, విమర్శలకు దిగడమే కాకుండా, ఆదివాసిలను రెచ్చగొట్టే విధంగా దిష్టి బొమ్మలను దగ్ధం చేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్య పరిష్కారం కోసం కోర్టుకు ఆదివాసులు వెళ్ళడమే నేరమన్నట్లు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు పెట్టడంతో పాటు గోరు బంజారాలను బెదిరింపు ప్రకటనలు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి బెదిరింపు ప్రకటనలను అడ్డుకోవడానికి సుప్రీంకోర్టు నోటీసులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధ్యమైనంత తొందరగా సమర్పించడానికి రాష్ట్రంలోని ఆదివాసీలందరు ఐక్యంతో ప్రజాస్వామ్య యుతంగా పోరాడడానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అందులో భాగంగా డిసెంబర్ 9న చలో రాజభవన్ నిర్వహించాలని దానికి ముందస్తుగా ఈ నెల 28న ఛలో భద్రాచలం చలో ఆదిలాబాద్, చలో వరంగల్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆదివాసి తెగల ఉద్యమ నేత మాజీ ఎంపీ సోయా సోయం బాపూరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సొసైటీ రాష్ట్ర నాయకులు గొంది వెంకటరమణ, మెట్ల పాపయ్య, సీతారాములు, భాస్కర రావు, ఏ ఈ డబ్ల్యూ సి ఏ రాష్ట్ర అధ్యక్షులు బెల్లం వెంకటేశ్వర్లు, గేడా%శీ% జనార్దన్, పొడియం బాలరాజు, మడకం శ్రీనివాస్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు మైపటి అరుణ్ కుమార్, వెంకటేశ్వర్లు, ముక్తి రాజు, కల్తీ సత్యనారాయణ, గుగ్గేల రామస్వామి, జౌరే కృష్ణ ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు కోన దౌలత్ రావు, ఏఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బట్టు వెంకటేశ్వర్లు, విద్యార్థి నాయకులు గుమ్మడి సుధీర్, లక్ష్మణ్, అజయ్, పాపారావు, ఆదివాసి మహిళా చైతన్య శక్తి నాయకురాలు ఊకే సులోచన, పూసం వెంకటలక్ష్మి,కొలారా, లోటి అందు నాయక పోడ్,చెంచు, పర్ధన్,కొండ రెడ్డి, తోపాటు వివిధ సంఘాలకు చెందిన భాస్కర్, కుడిమోద తిరుపతి, విష్ణు ముకాడే, నిమ్మల శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సోయం గోవర్ధన్, దస్తు,కేశవ్, మెడికల్ డిపార్ట్మెంట్ కాదం వెంకటేశ్వర్లు, దళపతిల సంఘం నాయకులు కూర్యం నాగేశ్వరరావు, పోలేచబోయిన కృష్ణయ్య, కోయదొరల అభ్యుదయ సంఘం ఇప్ప సోయ్య దొర, ఆదివాసి అడ్వకేట్ అసోసియేషన్ సోడే వెంకటేశ్వర్లు, ఏ ఎస్ వి కాలేటి పవన్ కుమార్, బీఎఎస్ కమిటీ అధ్యక్షులు పురం కృష్ణదుర్గ తో పాటుపలువురు పాల్గొన్నారు.

## మాదిగ కుంటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

### కుంటలో మురికి నీరు చేరకుండా చర్యలు చేపట్టాలి

### హుస్సేన్ సాగర్ తరహా మాదిగ కుంట మారాలి


### వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధి పథకం కింద జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కు 15 కోట్లు మంజూరైన నిధులతో అంబేద్కర్ విగ్రహం వద్ద గల మాదిగ కుంటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని మాదిగ కుంటను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన 15 కోట్ల నిధుల నుండి పట్టణంలో నెలకొన్న అత్యవసర ప్రాధాన్యత అంశాలకు, పనులకు వినియోగించాలని ముఖ్యంగా మురికి కాలువల నిర్మాణం ప్రధాన అంశంగా తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతం రాయికల్ మున్సిపల్ కూడా ఒకటని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు అధికారులు చేపట్టి డెంగ్యూ,మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారని,దానికి అనుగుణంగా స్థానిక అధికారులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రాయికల్ పట్టణ నడిబొడ్డున ఉన్న మాదిగ కుంటను ప్రస్తుతం వచ్చిన నిధులలో ఐదు కోట్లు కేటాయించి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి అన్నారు. కుంటలో మురికి నీరు చేరి, ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని, ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి కుంట సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. కుంటలో పేరుక పోయిన మురికి నీరును తొలగించి శుభ్రం చేయించాలన్నారు. పటేల్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డు వెంబడి ఎఫ్ టి ఎల్ కంటే ఎత్తుగా మురికి కాలువ నిర్మాణం చేపట్టి కట్ట కిందికి మురికి నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులతో చరవాణిలో తెలిపారు. భూగర్భ జలాలు వృద్ధి చెందేందుకు కుంటలో ఎప్పుడు నీరు నిల్వ ఉండేలా ఎస్సారెస్పీ కెనాల్ అనుసంధానం చేస్తూ కుంటను పరిశుభ్రంగా ఉంచితే హుస్సేన్ సాగర్ జల దృశ్యం లాగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. కుంట సమస్య పరిష్కారం దిశగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య ప్రదాన అంశంతో పాటు మంచినీటి వ్యవస్థను కూడా చక్కదిద్దెల మున్సిపల్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సేవ కోసం సెలవు లేకుండా పనిచేస్తున్నారని అలాగే సంబంధిత జిల్లా, మండల, గ్రామ అధికారులు సెలవులు తీసుకోకుండా అత్యవసర సమయంలో ప్రజలకు అండగా ఉండి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఇటిక్యాల్ బైపాస్ లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు కొప్పుల కట్ట మరమ్మతులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్,షాకీర్,పొన్నం శ్రీకాంత్, తలారి రాజేష్, కొమ్ముల ఆదిరెడ్డి, గడ్డం గంగారెడ్డి, కడకుంట్ల నరేష్, రాకేష్ నాయక్, ఏలేటి జలంధర్, కొత్త పెల్లి గోపాల్, గుండేటి ఆనందం, సాగర్, రాజేష్, సంతోష్, రవీందర్, రాజారెడ్డి, సాయి,తదితరులు పాల్గొన్నారు.



## చార్మినార్ కాంగ్రెస్ కాంటెస్ట్ ఎమ్మెల్యే మనోజ్ ప్రసాద్ ని పరామర్శించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ అశోక్ నగర్ లో చార్మినార్ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోజ్ ప్రసాద్ అనారోగ్యంతో ఉన్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ వారి మిత్రులు యమగుచు కరాటే అసోసియేషన్ సిటీ వైస్ ప్రెసిడెంట్ ఆర్ కె సుభాష్, కమల్నయఎన్ సక్సేస్ ఎక్స్ డిప్యూటీ కమిషనర్, ఎస్ ఎస్ సి బోర్డు తెలంగాణ మనోజ్ ప్రసాద్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ మనోజ్ ప్రసాద్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవ చేయాలని తను ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని, ప్రజా సమస్యలపై తిరిగి ప్రజాక్షేత్రంలో నిలవాలని తెలిపారు

## జగిత్యాల జిల్లా టిజీహెచ్ఎంఏ నూతన కార్యవర్గ ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

తేదీ 14. 9. 2025 ఆదివారం రోజున జిల్లా స్థాయిలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో రాజభాను చంద్రప్రకాష్ రాష్ట్ర అధ్యక్షులు టిజీహెచ్ఎంఏ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ప్రధానోపాధ్యాయుల సమావేశంలో 2025-27 నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ గజ్జెల నరేందర్ జడ్ పి హెచ్ ఎస్ రామాజీపేట అధ్యక్షులుగా, శ్రీ దండే రాజశేఖర్ జడ్ పి హెచ్ ఎస్ శకల్ల ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్రఅండ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీబాయి,కే. ప్రభాకర్, ఎండీ అశ్వక్ హుస్సేన్, కే. ప్రభాకర్, ఎస్. రాఘవేందర్, ఎస్.సదాశివ్, వై. మధుసూదన్ రెడ్డి, ఆర్. రవీందర్ రెడ్డి, పి.ప్రకాష్, చంద్రమోహన్ రెడ్డి, సి హెచ్ నందయ్య, బి. ప్రభాకర్,వి రాధా రాణి, మల్లయ్య, ఐలయ్య, వి శంకరయ్య లు నియమించబడినారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ప్రధానోపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించలేదని వెంటనే సర్వీస్ రూల్స్ ఫ్రేమ్ చేసి ఉపవిద్యాధికారి మరియు డైట్ లెక్చరర్ తదితర పోస్టులలో ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించాలని కోరినారు. ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు చేసినారు ప్రధానోపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలిప్రధానోపాధ్యాయులకు వేసవి సెలవులలో బదిలీలు నిర్వహించాలి.



## కుమ్మరిపల్లిలో భక్తి శ్రద్ధలతో "ఇంటింటా సాయి - ప్రతి ఇంటా సాయి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకల సందర్భంగా, శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో ఆదివారం కుమ్మరిపల్లి గ్రామంలో "ఇంటింటా సాయి - ప్రతిఇంటా సాయి" కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం 9 గంటలకు హనుమాన్ దేవాలయం వద్ద నగర సంకీర్తన, భజనలతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రుద్రాభిషేకం, రుద్రపారాయణం నిర్వహించగా అనంతరం సత్సంగం, స్వామివారి తత్వం మరియు లీలలపై ఉపన్యాసం, బాలవికాస్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చోటుచేసుకున్నాయి. భక్తుల ఇళ్లకు "ఇంటింటా సాయి - ప్రతిఇంటా సాయి" కార్యక్రమం విస్తరించగా, చివరగా స్వామి వారికి హారతి అర్పించి కార్యక్రమాన్ని ముగించారు. పాల్గొన్న వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ సేవా కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, రాయికల్ ఇంచార్జి గాజంగి అశోక్, గ్రామ భక్తులు గంగరాజం తో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ భగవానుని దివ్యానుగ్రహం నిండుగా లభించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.



## ప్రభుత్వ ఉర్దూమీడియం స్కూల్లో ఉర్దూ బోధన, బోధనేతర సిబ్బంది నియమించేలా చూడాలని ఎంపీ ఓవైసి నీ కోరిన ఎంఐఎం నాయకులు

### ఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి ఫారుక్

మిర్యాలగూడ , సెప్టెంబర్ 14:-( వార్త మిర్రర్) ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఉర్దూ బోధన, బోధనేతర సిబ్బందిని నియమించేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలనిహైదరాబాద్ ఎంపీ, ఎఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీని కోరినట్టు నల్లగొండ జిల్లా ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్ ఆదివారం విలేఖరులకు తెలిపారు. హైదరాబాద్ లో ఓవైసిని కలిసి అనేక ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉర్దూయేతర బోధన, బోధనేతర సిబ్బందిని నియమించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించినట్టు తెలిపారు. ఉర్దూ బోధనకు ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డిఎస్సి నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాలని తెలిపినట్టు ఆయన అన్నారు. అదేవిధంగా నడికుడి - బీబీనగర్ రైల్వే మార్గాన్ని డబ్లింగ్ చేయాలని కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని కోరినట్టు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున జిల్లాలో పోటి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరగా పార్టీని బలోపేతం చేయాలన్నారని ఆయన తెలిపారు. సమస్యల పారిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట మౌజన్ రిజ్వాన్ ఉన్నారు.

# వసతి గృహాలు విద్యార్థులకు రెండో ఇల్లు

### వసతి గృహాలలో సమయానికి చదువు, ఆహారం

### దేవరకొండ హెచ్ డబ్ల్యుఓ డి.రుణాదేవి



దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్

ఎస్సీ డిడి కమీషనర్ ఆదేశానుసారం నల్లగొండ డిప్యూటీ డైరెక్టర్ శశికళ సూచనమేరకు దేవరకొండ బాలికల వసతి గృహంలో తల్లి తండ్రులు సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా హెచ్ డబ్ల్యుఓ డి.రుణాదేవి మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు గురించి చర్చించుకోవడమే ఈ సమావేశం ఉద్దేశ్యం అని వసతి గృహాలు అనేవి పిల్లలకు రెండో ఇల్లు. ఇక్కడ వారు చదువుతో పాటు క్రమశిక్షణ, మర్యాద, సహకారం వంటి విలువలు నేర్చుకుంటారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తే పిల్లలు విజయవంతంగా ముందుకు వెళ్తారనిప్రతిరోజూ హాజరుసమయానికి చదువు, ఆహారం, విశ్రాంతిమంచి ప్రవర్తనఇవి పిల్లలకు ఎంతో అవసరం అని ఆమె తెలిపారు.ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్య, పుస్తకాలు, వసతి, ఆహారం సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి.మనమంతా కలిసికట్టుగా కృషి చేస్తే మన పిల్లలు రేపటి సమాజానికి ఆస్తులుగా మారతారు"హాస్టల్ %-% విద్యార్థుల రెండో ఇల్లు, తల్లిదండ్రుల సహకారం %-% వారి భవిష్యత్తు బలం." అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్లు అడ్వకేట్ సుందరయ్య రామస్వామి హెల్త్ అసిస్టెంట్ లింగయ్య ఏఎన్ఎం కవిత పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల లో కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక





సంస్థాన్ నారాయణపురం: సెప్టెంబర్ 14( వార్త మిర్రర్)

సంస్థాన్ నారాయణపురం మండలం లోని సర్వేలు, వాయిలపల్లి, లచ్చమ్మ గూడెం, గుజ్జ,పుట్టపాక గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల కమిటీ కన్వీనర్ చిలువేరు శంకర్ కో కన్వీనర్ సిలివేరు సైదులు ఆధ్వర్యంలో కుమ్మరి సంఘం గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కుమ్మరి సంఘం గ్రామ గౌరవ అధ్యక్షులు, అధ్యక్షలు, ప్రధాన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గుజ్జ గ్రామం అధ్యక్షులుగా ఆరూరి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు సతీష్, సర్వేలు గ్రామం గౌరవ అధ్యక్షులుగా చిలువేరు మల్లయ్య,అధ్యక్షులుగా చిలివేరు గాలయ్య, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు సత్తయ్య, పుట్టపాక గ్రామం గౌరవ అధ్యక్షులుగా చిలువేరు జంగయ్య, అధ్యక్షులుగా నడికుడి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు పెల్లి అంజయ్య, ఉప అధ్యక్షులుగా నడికుడి ఆంజనేయులు, వాయిల పల్లి గ్రామ అధ్యక్షులుగా గుడిపల్లి యాదయ్య, ఉపాధ్యక్షులు గుడిపల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా గుడిపల్లి శ్రీను,లచ్చమ్మ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులుగా చిన్న యాదయ్య, ఉపాధ్యక్షులుగా చిలువేరు భాష, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి బలోపేతానికి అందరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



## నిరుపేదకు ఆర్థిక చేయూత...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన సాధారణ బైక్ మెకానిక్ అయిన కట్టెకోల సుధాకర్ అర్చన దంపతులకు ఏడు నెలలు నిండకముందే కూతురు జన్మించడం జరిగింది. బిడ్డ బరువు కేవలం 800గ్రాములు ఉండటం వలన డాక్టర్ మూడు నెలలు వెంటిలేటర్ పై ఉంచాలని సూచించారు. పెద్ద ఖర్చుతో కూడుకున్నది కావున ఆర్థిక చేయూతనివ్వాలని కోరిన వెంటనే రాయికల్ శ్రీ నవదుర్గ సేవా సమితి మార్కండేయ నగర్ వారి ఆధ్వర్యంలో సుధాకర్ దంపతులకు 28,500/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్ మాట్లాడుతూ "మానవసేవే - మాధవసేవ "గా ఇలాంటి కార్యక్రమంలో మా శ్రీ నవ దుర్గా సేవా సమితి ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గట్టు వినయ్, గొల్లవర్తిని భరత్, ముంజ సుజిత్, ఆనంద్, అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు మధు, శ్రీరాముల సాయి, ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము, సంయుక్త కార్యదర్శి మానాల రాము, రాచకొండ సురేష్, పురోహితులు గట్టు నవీన్ పాల్గొన్నారు.





## నిత్యవసర సరుకులు అందజేసిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమం

సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 14( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మొగుదాల యాదయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని మాతృదేవోభవ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి తమవంతు సహాయంగా క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులను వారి కుటుంబసభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా మరణించిన విషాద సంఘటన అందరినీ కలచివేసింది కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న యాదయ్య గౌడ్ మరణం చాలా బాధాకరమని అన్నారు.వారి కుటుంబానికి అన్ని విధాలుగా మా ఆశ్రమం ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## సిరిమువ్వ నాట్యాలయ

## సిరి వెన్నెలకు జాతీయస్థాయి ప్రథమ బహుమతి



మిర్యాలగూడ సెప్టెంబర్ 14:- (వార్త మిర్రర్) సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ట్రస్ట్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ వారు హైదరాబాదులో సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్యం పోటీలలో మిర్యాలగూడకు చెందిన శ్రీపాద శ్రీ వెన్నెలకు జూనియర్ కేటగిరీలో జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. నాట్య గురువు కలకొండ రాము మాట్లాడుతూ శ్రీపాద సిరివెన్నెల 2023 నుండి 2025 వరకు హైదరాబాద్ తిరుపతి గుంటూరు నల్గొండ, వివిధ ప్రాంతాలలో ఎన్నో బహుమతులను సాధించడం జరిగిందని వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే ఐదు సంవత్సరాలుగా నేర్చుకోవడం జరిగిందన్నారు. చదువులో బాగా రాణిస్తుందన్నారు. రాబోయే రోజులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని అవార్డులు సాధించాలని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నాట్యాలయంలో అనేక మంది అనేక అవార్డులు సాధించారు.

## ఎమ్మెల్యే పీఏనంటూ జిల్లా అధికారికి గన్ మెన్ ఫోన్

### యూరియా కేటాయించాలని కోరిన వైనం

### వెలుగులోకి గన్ మెన్ ఘన కార్యం

### విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ



మిర్యాలగూడ, సెప్టెంబర్ 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఎమ్మెల్యే గన్ మెన్ ఓవరాక్షన్ వెలుగులోకి వచ్చింది. ఎమ్మెల్యే పీఏనంటూ ఓ జిల్లా అధికారికి ఫోన్ చేసి యూరియాను పక్కదారి పట్టించిన ఘటన చోటు చేసుకుంది. ఈ విషయం ఆయా మీడియా, సోషల్ మీడియాల్లో హల్ చల్ తో సంచలనమైంది. వివరాల్లోకి వెళ్తే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్ మెన్ గా పనిచేస్తున్న నాగునాయక్ వ్యవసాయాధికారికి ఫోన్ చేసి ఎమ్మెల్యే పీఏని మాట్లాడుతున్నానని ఎమ్మెల్యే బిజీగా ఉన్నారని, లారీ లోడ్ యూరియాను పలాన చోటుకు పంపించాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో సదరు అధికారి ఆదేశాలను పాటించగా ఇటీవల రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని వ్యవసాయాధికారికి ఫోన్ చేసి యూరియాపై ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. దీంతో ఆ గన్ మెన్ బాగోతంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా అతన్ని జిల్లా కేంద్రానికి అటాచ్ చేసి విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

## మీ బైక్‌ను రైల్వే ద్వారా పార్శిల్ చేయాలనుకుంటున్నారా? ప్రాసెస్ ఏంటో తెలుసా?

మీ బైక్ స్టేషన్‌కు చేరిన తర్వాత మీరు లేదా మీ తరపున వచ్చేవారు పార్శిల్ రసీదు, అందుకు గుర్తింపు కార్డు చూపించి బైక్‌ను తీసుకోవచ్చు. రైల్వే సిబ్బంది వివరాలు పూర్తిగా నిర్ధారించిన తర్వాతనే మీకు బైక్‌ను అందిస్తారని గుర్తించుకోండి.. మీరు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బైక్‌ను ట్రాన్స్‌పోర్ట్ చేయాలంటే ఎలాగో చాలా మందికి తెలియకపోవచ్చు. బైక్‌ను తీసుకెళ్లేందుకు వ్యక్తి లేకుంటే కేవలం ట్రాన్స్‌పోర్ట్ ద్వారా పంపించాలనుకునే వారికి భారత రైల్వే రైల్వేస్ పార్శిల్ సర్వీస్‌ను అందిస్తోంది. ఎక్కడ నుంచి అయినా మీరు ఇతర ప్రాంతాలకు మీ బైక్‌ను ట్రాన్స్‌పోర్ట్ చేయాలంటే సురక్షితంగా పంపించవచ్చు. అందుకు కొంత ప్రాసెస్ ఉంటుంది. అదేలాగో తెలుసుకుంటే ఆ సమయంలో టెన్షన్ పడాల్సిన అవసరం ఉండదు. అది కూడా తక్కువ ధరల్లోనే పంపించవచ్చు. దీని కోసం కొన్ని ముఖ్యమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలి. అలాగే ప్యాకింగ్ నియమాలను పాటించాలి.ఇది కూడా చదవండి: %ఁతీఖటటఅఎ జష్ఖుశ్రీశ్రీఖఅ%: ఇదేమి చిత్రంరా నాయనా..హెల్మెట్ లేదని కారు డ్రైవర్‌కు చలాన్..!వంటి గుర్తింపు కార్డులు తీసుకెళ్లాలి. మీరు బైక్‌ఱు పార్శిల్ ద్వారా ట్రాన్స్‌పోర్టు చేసేటప్పుడు ఈ డాక్యుమెంట్లు సమర్పించిన తర్వాత రైల్వే అధికారులు బైక్ బరువు, మోడల్, ఇతర వివరాలను నమోదు చేస్తారు. అనంతరం మీకు పార్శిల్ రసీదు అందజేస్తారు. ఈ రసీదు కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే గమ్యస్థాన స్టేషన్‌లో బైక్‌ను పొందడానికి మీరు దీనిని చూపించాల్సి ఉంటుంది.